

# గెలుపు

మల్లాది వెంకట కృష్ణమూర్తి

విజయవాడ,

1-11-1981.

డియర్ రంగ,

నువ్వు క్షేమం అని తలుస్తాను. ఇక్కడ మీ నాన్న, అమ్మ, చెల్లాయ్ కులాసా. నీనుంచి ఉత్తరాలు వచ్చి చాలాకాలం అయిందని చెప్పారు మీ నాన్న. ఎలా వున్నావ్? బాగా చదువుతున్నావా? హాస్టల్ జీవితం ఎలా వుంది? వివరంగా జవాబు రాయి. మీ చెల్లాయ్‌కి పెళ్ళి సంబంధాలు చూస్తున్నారు.

నీ

మామయ్య

అన్నట్లు ఈ ఉత్తరంతోపాటు ఏభై రూపాయలనోటు జత చేస్తున్నాను దీన్ని రిజిస్టర్డ్ పోస్ట్‌లో పంపుతున్నాను. ముట్టగానే జవాబు రాయి. నీ ఖర్చుకి వుంచుకో.

కాకినాడ,

3-11-1981.

డియర్ మామయ్యా,

నీవు రాసిన ఉత్తరం అందింది. నేను బాగానే చదువుతున్నాను. చెల్లాయ్‌కి పెళ్ళిసంబంధాలు చూస్తున్నారని చదివి సంతోషించాను. నాకు వచ్చే నెల ఇరవై ఏడునుంచి పరీక్షలు. ఆ హడావుడిలో ఉత్తరాలు రాయలేదు. నీ ఉత్తరం రిజిస్టర్డ్ పోస్ట్‌లోనే వచ్చింది. కాని

దాంట్లో ఏభై రూపాయలనోటు పెట్టడం మర్చిపోయినట్లున్నావ్.

యువర్స్ ఎవర్

రంగ.

విజయవాడ,

5-11-1981.

రేయ్ రంగా,

పుత్తరం రాయాలంటే నీకు తగని బద్ధకం. నే రాసే పుత్తరానికి జవాబివ్వవని నీ చెల్లాయ్, ఇస్తావని నేను పాతిక రూపాయలు పందెం వేసుకున్నాం. కావాలనే ఏభై జతచేయకపోవడంతో నేను అనుకున్నట్లే పుత్తరం వెంటనే రాసావ్. పందెంలో నన్ను గెలిపించావ్. థాంక్స్.

నీ

మామయ్య.

ఇది మామూలు పోస్టులోనే పంపుతున్నాను. ఏభై జత చెయ్యలేదు కాబట్టి.

---

సెప్టెంబరు నెల భావపరిచయ పోటీ

రు. 25-00 బహుమతి పొందిన వ్యాఖ్య

"రొయ్యమీనం ఆరాఫుటం
పొద్దుతిరుగుడుపువ్వు వాటం"

—పినిశెట్టి శ్రీనివాసరావు,
వరంగల్.

---

కేప్టెన్ కథ (సీరియల్)

అంకితం

నా కథా కథనంలో నా కక్షరాలు నేర్పిన నా (కథల) సాహితీ గురువు రాచకొండ విశ్వనాథశాస్త్రిగారికి వినయంగా – (ఆయన అంగీకారంతో).

—వీనాదేవి.